

చెకుముకి పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

రాష్ట్ర వ్యాపితంగా పాఠశాల స్థాయి పరీక్ష జరుగుందని జెవివి నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జెవివి కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈసందర్భంగా జెవివి నాయకులు మాట్లాడుతూ జిల్లాలో మూడు వేలమంది విద్యార్థులు పాఠశాల స్థాయిలో హాజరవుతారని తెలిపారు. ఈ పరీక్షలు 8,9,10 తరగతి విద్యార్థులు హాజరవుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఉదయభాస్కర్, ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, రాష్ట్ర నాయ కులు డాక్టర్ కాలేషాబాషా, వి.పెంచలయ్య, పి.బుజ్జయ్య, ఎస్‌కె జిలానీబాషా, జిల్లా కోశాధికారి పి.విద్యాచరణ్, ఎ.విజయ్‌కుమార్, జిల్లా సెక్రటరీయేట్ సభ్యులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

పోరాట యోధుడు 'జక్కా'

మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-దగదర్తి

కామ్రేడ్ జక్కా వెంకయ్య పోరాట యోధుడని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ అన్నారు. జక్కా వెంకయ్య జయంతి, గోపసాని వెంకటేశ్వర్లు వర్ధంతి సందర్భంగా దగదర్తిలో నూతనంగా నిర్మించిన జక్కా వెంకయ్య విజ్ఞాన కేంద్రంలో మెగా రక్తదాన శిబిరాన్ని సిపిఎం మండల నాయకులు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, మహిళా నాయకురాలు జక్కా శేషమ్మ రామచంద్రారెడ్డి హాస్పిటల్లో పని చేస్తున్న డాక్టర్ శీను నాయక్, జొన్నలగడ్డ వెంకమరాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ జక్కా వెంకయ్య ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో దగదర్తి మండలంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన మహనీయులని కొనియాడారు. అంతేగాక ఇరిగేషన్‌పై మంచిపట్టు ఉండేదన్నారు. కాబట్టి జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికా రులు ఆయన సలహాలు తీసుకొని ముందుకెళ్లేవారని తెలిపారు. ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అనేక గ్రామాల్లో పంట పొలాలు బీడుగా ఉండేయని అది చూసిన ఆయన బీడు పొలాలను పంట పొలాలుగా మార్చేందుకు అప్పుడు సిపిఎం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ఉందన్నారు. ఆ తరుణంలో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి దగదర్తి, మంగమూరు కాలువ మీద ఆధారపడి ఉన్న 17 చెరువులకు సాగునీరు అందించిన మహనీయులని తెలిపారు. అనంతరం జక్కా శేషమ్మ మాట్లాడుతూ అప్పట్లో జక్కా వెంకయ్యకు చేదోడు వాదోడుగా అనంతవరం పంచాయతీలోని చెందిన గోపసాని వెంకటేశ్వర్లు ఉండి పార్టీ బలోపేతానికి ఎంతో కషి చేశారన్నారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకుని వెళ్లిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. అనంతరం 55 మంది రక్తదానం చేశారన్నారు. వారికి పండ్లు, మ్యాంగో జ్యూస్, భోజన వసతి ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో తిరకాల దయాకర్, పోతంశెట్టి విద్యాచరణ్, మాదాల రాము, జెవివి నాయకులు ఎ. విజయ్‌కుమార్, కర్ర పోలయ్య, వంటేరు సుధాకర్, చల్ల మాల్యాద్రి, మారుబోయిన వెంకటరమణయ్య, గోపసాని రమేష్, మంద మహేష్, పోతంశెట్టి గిరి, గోపసాని మధు, గోపసాని కష్ణయ్య, పెరికల మాల్యాద్రి, బత్తల శీనయ్య, రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

జక్కా వెంకయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జిల్లా కార్యదర్శి మూలం రమేష్

రక్తదానం చేస్తున్న దృశ్యం

ప్రచారం నిర్వహిస్తున్న ఇంటూరి నాగేశ్వరరావు

బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ

ప్రజాశక్తి-కందుకూరు

బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు పట్టణంలోని 17వ వార్డు నారాయణ స్కూల్, రాయి వారి అరుగు ప్రాంతాలలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వర రావు, పార్టీ నాయకులు పార్టీ మినీ మేనిఫెస్టోలోని తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఉచిత బస్సు ప్రయాణం, బీసీలకు రక్షణ చట్టం, అన్నదాతలకు ఆర్థిక సహాయం, యువతకు ఉద్యోగ అవకాశాలు, నిరుద్యోగ భతి, ఇంటింటికి సురక్షిత నీటి సరఫరా అంశాలను స్థానికులకు వివరించారు. పేదల కోసం అప్పట్లో చంద్రబాబు నాయుడు పట్టణంలో 1400 మందికి జి ప్లస్ త్రీ ఇల్లు నిర్మిస్తే నాలుగున్నర సంవత్సరాలుగా లబ్ధిదారులకు ఇవ్వకుండా పక్కన పెట్టారని విమర్శించారు. చంద్రబాబుకి, తెలుగుదేశం పార్టీకి మంచి పేరు వస్తుందన్న ఉద్దేశంతోనే నాలుగేళ్ల పాటు వాటి గురించి పట్టించుకోలేదన్నారు. తెలుగుదేశం హయాంలో కట్టిన ఇళ్లకు రంగులు వేసుకుని ఇప్పుడు ప్రారంభోత్సవాలు చేయడం చూస్తుంటే వాళ్లకి పబ్లిసిటీ పిచ్చి ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోందని అన్నారు. గత ప్రభుత్వంలో లాగా అందరికీ అభివద్ధి, సంక్షేమ ఫలాలు అందాలంటే రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి అండగా నిలవాలని కోరారు. వైసీపీ ప్రభుత్వంలో స్థానిక సమస్యలు ఒక్కటి కూడా పరిష్కారం కాలేదని, అభివద్ధిని పక్కనపెట్టి దోచుకోవడానికి ఆ పార్టీ నేతలు ప్రాధాన్యత ఇస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, పిడికిటి రఘునాధరావు, వార్డు అధ్యక్షుడు దివి శ్రీనివాసులు, నాయకులు ముట్టే రామారావు, రావి వెంకటేశ్వర్లు, అత్తంటి మాధవ, అత్తంటి మాల్యాద్రి, దివి వెంకటేశ్వర్లు, నల్లూరి సింగయ్య, అమర రామలింగయ్య, జంపాల శ్రీకాంత్, కాకుమాని శ్రీనివాసులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

జిల్లాలో కరువు మండలాలను ప్రకటించాలి

ప్రజాశక్తి-నెల్లూరు:

జిల్లాలో సకాలంలో వర్షాలు కురవక పోవడం కారణంగా అనేక మండలాల్లో పంట పొలాలు బీడుభూములుగా దర్శనమిస్తు న్నాయని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఉదయగిరి, కందుకూరు, రాపూరు, పొదలకూరు, సైదాపురం, వెంకటాచలం, దగదర్తి, అల్లూరు తదితర ప్రాంతాలను కరువు మండల ాలుగా ప్రకటించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నగరంలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గం పరిధిలోని జలదంకి, కొండాపురం, కలిగిరి, వింజమూరు, దుత్తలూరు, వరికుంటపాడు ప్రాంతాలతో పాటు కందుకూరు,కందుకూరు ప్రాంతంలోని ఐదు మండలాల్లో, సైదాపురం, రాపూరు, పొదలకూరు, వెంకటాచలం, దగదర్తి, అల్లూరు ప్రాంతాల్లో పంటలు సాగుబడి లేక రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మండలాలన్నింటినీ ప్రభుత్వం తక్షణమే కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో కరువు మండలంగా ఒక్క మండలాన్ని కూడా ప్రకటించకుండా దుర్మార్గంగా వ్యవహరి స్తుందన్నారు. జిల్లాలో కరువు విలయతాండవం చేస్తూంటే, రైతులు ఇబ్బందుల్లో ఉంటే రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాలను నేటి వరకు ప్రకటించకపోవడం శోచనీయమన్నారు. వాస్తవానికి రైతులు ఆత్మహత్యలు కాదని కేంద్రం చేసిన హత్యలుగా తాము బావిస్తున్నామన్నారు. .ఆత్మహత్యలు చేసుకున్న రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం అందజేయకుండా మొండి వైఖరిని అవలంభిస్తూందన్నారు. రైతు సంఘం నాయకులు మూలి వెంగయ్య మాట్లాడుతూ జిల్లాలో కరువు విలయతాండం చేస్తూంటే రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ వత్తిడికి లోబడి జిల్లాలో కరువు మండలాలను ప్రకటించడంలో సవతి తల్లి ప్రేమను చూపిస్తుందన్నారు. రాష్ట్రం వ్యాప్తంగా 80 మండలాల్లో పూర్తి స్థాయిలో కరువుని, 23 మండలాల్లో పాక్షికంగా కరువని, 103 మండలాలను మాత్రమే ప్రభుత్వం ప్రకటించిందన్నారు. జిల్లాలో ఒక్క మండలాన్ని కూడా కరువు మండలంగా ప్రభుత్వం ప్రకటించలేదన్నారు. జిల్లాలోని సీతారాంపురం, ఉదయగిరి, మర్రిపాడు ,కొండాపురం, దుత్తలూరు, సైదాపురం ఇలా సుమారుగా 20 మండలాల్లో కనీసం ప్రజలు తాగేందుకు నీరు కూడా లేకుండా కరువుతో అల్లాడుతున్నారన్నారు. సోమశిల ప్రాజెక్టులో 30 టిఎంసిలు నీరు ఉందని, కనీసం రైతులు నారుమడులకు ప్రభుత్వం నీటిని వదలే పరిస్థితి లేదన్నారు. జిల్లా రైతులు ఇంతటి స్థాయిలో ఇబ్బందులు ఎదుర్కొంటుంటే ప్రభుత్వం కరువు మండలాలను జిల్లాలో ప్రకటించకపోవడం దుర్మార్గ మన్నారు. వ్యవసాయ సంఘం నాయకులు తుళ్లూరు గోపాలు మాట్లాడుతూ కరువు మండలాలు గా ప్రభుత్వం ప్రకటించిన తీరును పరిశీలిస్తే కరువు అనేది ఏ విధంగా లెక్క కట్టారో అర్థం కావడం లేదన్నారు. ఎక్కడా శాస్త్రీయత కనిపించడం లేదన్నారు. జిల్లా ఇరిగేషన్ శాఖ అధికారులు రైతాంగం నార్లు వేసుకోరాదని ప్రకటించారని,ఈ ప్రకటనే కరువు జిల్లాలో ఎంత స్థాయిలో ఉందో అర్థమౌతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో కరువు మండలాలు లేవని ప్రకటించడం చూస్తే కేవలం రాజకీయ లబ్ధికోసమే ఆలోచన చేస్తుందని పిస్తుందన్నారు. జిల్లాలో 38 మండలాలు ఉంటే 20 మండలాల్లో కరువు విలయతాండం చేస్తుందన్నారు. డెల్టా ప్రాంతంగా పేరు పొందిన కోవూరు, నెల్లూరు తాలుకాల్లో సైతం రైతులు నార్లు పోసుకోరాదని అధికారులు ప్రకటించారన్నారు. రైతులు పరిస్థితి ఏ విధంగా ఉందో ఒక్క సారి ప్రభుత్వం ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. కౌలు రైతుల పరిస్థితి మరింత ఆందోళనగా ఉందని, ప్రభుత్వం వెంటనే కౌలు రైతు కుటుంబానికి నెలకు రూ.7,500లను కరువు భత్యంగా అందజే యాలన్నారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, ఎం. మోహన్‌రావు, మూలె వెంగయ్య, కె.అజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ఎనిమిది లారీలు సీజ్

ప్రజాశక్తి- సైదాపురం: మండలంలో రోజు రోజుకు, తెల్లరాయి మాఫియా ఆగడాలు పేట్రేగి పోతున్నాయి. ఎన్ని లారీలు పట్టుకుంటారో పట్టుకోండి చూద్దాం,మేము లారీలను ఆపేది లేదు, తగ్గేది లేదు అనే నినాదంతో ముందుకు దూసుకుపోతుంది మైనింగ్ మాఫియా.దీనికి తోడు, మేము సైతం లారీలను పట్టుకో కుండా ఆగేదే లేదు అంటూ, మైనింగ్, విజిలెన్స్ అధికారులు, తెల్లరాయిని తరలిస్తున్న లారీలను ఎక్కడ దొరికితే అక్కడ తనిఖీలు నిర్వహించి, అదుపులోకి తీసుకుంటున్నారు. రోజుకు కనీసం 20కి పైగా లారీలను అధికారులు అదుపులోకి తీసుకుంటున్నారు. అయినప్పటికీ తెల్లరాయి మాఫియా మాత్రం, వెనక డుగు వేయ కుండా, నిత్యం పదుల సంఖ్యలో, తెల్లరాయి నింపి తరలిస్తు, అధికారులకు అడ్డంగా దొరికి పోతున్నారు. ఇటు దొంగ పర్మిట్లు సష్టించి కొంతమంది లారీలను తరలిస్తు పట్టుబడితే, కొందరు అధిక లోడుతో రాయిని తరలిస్తు అధి .కారుల కంటికి చిక్కుతున్నారు.ప్రతి నిత్యం మైనింగ్ అధికారులు మెరుపు దాడులు చేస్తున్నప్పటికి,ఒకటా రెండా, పదుల సంఖ్యలో నిత్యం సైదాపురం మండలం నుంచి, తెల ్రాయి తరలిస్తు,లారీలు పట్టుబడుతున్నాయి. ఈ నేపథ్యంలో శు క్రవారం విజిలెన్స్ అధికారులు మండ లంలో నిర్వహించిన తెల్ల రాయి తనిఖీల్లో, ఒకేసారి ఎనిమిది లారీలు పట్టుబడ్డాయి. వీటిని అదుపులోకి తీసుకున్న అధికా రులు, సైదా పురం పోలీసులకు అప్పగించారు. స్టేషన్ ముందు లారీలను ఉంచేందుకు స్థలం లేకపోవడంతో, వీటిని, సైదాపురంలోని భారత్ పెట్రోల్ బంకు వెనుక వైపు ఉంచడం జరిగింది. ఇప్పటికే సైదాపురం పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలు, జేసీబీలు, హిటాచీలతో, అదేవిధంగా తెల్ల రాయి నిండిన లారీలతో నిండిపో యింది. ఈ తెల్లరాయి అక్రమ రవాణా ఎప్పుడు, అదుపు లోకి వస్తుందో, సంబంధిత అధి. కారులు ఎప్పుడు ఈ తెల్లరాయి అక్రమ తరలింపును కూకటి వేళ్లతో పెకిలించి వేస్తారో, ఎదురు చూడాల్సిన పరిస్థితి ప్రస్తుతం సైదాపురం మండలంలో నెలకొంది.

పనులను పరిశీలిస్తున్న ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డి

ఆలయ అభివృద్ధి పనులు పరిశీలన

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు గ్రామదేవత శ్రీ అంకమ్మ తల్లి ఆలయంలో ప్రతి శుక్రవారం నిర్వహించే అభిషేకంలో భాగంగా అమ్మవారికి పంచామత అభిషేకం ఆలయ అర్చకులు వైభవంగా నిర్వహించారు. అమ్మవారిని పూలమాలలతో కన్నుల పండుగ గా అలంకరించారు. అమ్మవారి అలంకారం భక్తులకు కనువిందు చేసింది. శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు శాసనసభ్యులు మహీధర్ రెడ్డికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనివేటి మండప నిర్మాణ పనులను పరిశీలించారు. మండప నిర్మాణ పనులను గూర్చి ఆలయ శిల్పి శ్రీనివాస్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శిల్పి కి అమ్మవారి ఆలయాన్ని , అనివేటి మండపాన్ని గూర్చి కొన్ని సూచనలు సలహాలు అందజేశారు. టిడ్కో గృహాల కేఎంవి ప్రాజెక్ట్ వైస్ ప్రెసిడెంట్ కడియాల దుర్గారావు శుక్రవారం ఉదయం టిడ్కో గృహాల ప్రారంభం సందర్భంగా తొలుత శ్రీ అంకమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గతంలో అమ్మవారి ఆలయ నిర్మాణం కొరకు వీరు 5 లక్షల రూపాయల విరాళాన్ని కానుకగా సమర్పించారు. సాయంత్రం వైభవంగా పల్లకి సేవ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు దివి లింగయ్య నాయుడు,సూరం వేణుగోపాల్ రెడ్డి,కొడాలి కోటేశ్వరరావు, ఎనిమిరెడ్డి వెంకటరెడ్డి, గాండ్ల శీను, ఆవుల మాధవరావు, విశ్రాంత ఎంపీడీఓలు వెంకటేశ్వర్లు, మాల కొండయ్య,కుంభాల క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

పొగాకు సాగులో మెలకువలు పాటించాలి

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు సిటిఆర్ఐలో పొగాకు బోర్డు దక్షిణ ప్రాంత ప్రాంతీయ అధికారి ఎం.లక్ష్మణరావు ఆధ్వర్యంలో పొగాకు రైతులకు, సాంకేతిక సిబ్బందికి ఉత్తమ యాజమాన్య పద్ధతులు అనే అంశం పై శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొగాకు బోర్డు గుంటూరు విస్తరణ మేనేజర్ దామోదర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దామోదర్ మాట్లాడుతూ పొగాకు బోర్డు రైతులకు వివిధ రకాల వ్యవసాయ ఉత్పదకాలకు సబ్సిడీలు అందించి ప్రోత్సహిస్తుందని తెలిపారు. రైతులు ఈ సదవకాశాన్ని వినియోగించికోవాలని కోరారు. పొగాకు రైతులు విదిగా ట్రే నర్సరీ విధానాన్ని అనుసరించి మంచి దిగుబడులు పొందాలని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్ర వేత్తలు వివిధ రకాల వాతావరణ పరిస్థితులలో పెరిగే వివిధ రకాల వంగడాల గురించి వివరించారు. పొగాకు లో సిటిఆర్ఐ వారు అనుమతి ఇచ్చిన పురుగు మందులను మాత్రమే అనుమతి ఇచ్చిన మోతాదులో వాడాలని తెలిపారు. ఇంకా సరైన ఎరువుల యాజమాన్యం ద్వారా మంచి దిగుబడులు పొందవచ్చని తెలిపారు. అంతే కాకుండా పొగాకు కాల్చిన తర్వాత కూడా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. పొగాకులో ప్రకతి వ్యవసాయం గురించి వివరించారు. దీని వల్ల మంచి నాణ్యత గల పొగాకు పండించ వచ్చని తెలిపారు. పొగాకు లో పొగాకేతర అన్య పదార్థాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.కార్యక్రమంలో సిటిఆర్ఐ హెడ్ అనురాధ, పొగాకు బోర్డు పాలక మండలి సభ్యులు, వివిధ కంపెనీ ప్రతినిధులు , ప్రకతి వ్యవసాయం ఎడిఎ సుభాషిణి,ఐటిసి శాస్త్రవేత్త వెంకటేశ్వర రావు, 11 వేలం కేంద్రాల బోర్డు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దామోదర్

మాట్లాడుతున్న ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డి

లబ్ధిదారుల ఇళ్ల కరెంట్ మీటర్ల ఖర్చు భరిస్తా

ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పట్టణం ఉప్పు చెరువు వద్ద నిర్మించిన జి ప్లస్ త్రీ ఇళ్లకు అన్ని హంగులు కల్పించేందుకు తీసుకున్న చర్యల వల్ల లబ్ధిదారులకు అందజేయడంలో ఆలస్యం జరిగిందని శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి చెప్పారు. వైఎస్ఆర్ జగనన్న నగర్ లోని టిడ్కో ఇళ్లను శుక్రవారం ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మహీధర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన ఇళ్ల నిర్మాణ పనులకు రివర్స్ టెండర్స్ పిలవడం ద్వారా 60 కోట్ల రూపాయలు తగ్గి ప్రభుత్వానికి ఆదాయం వచ్చిందని తెలిపారు. దళారులకు డబ్బులు చేరకుండా రివర్స్ టెండర్ ద్వారా మిగిలిన 60 కోట్ల రూపాయలను లబ్ధిదారుల సౌకర్యార్థం మౌలిక సదుపాయాలు కల్పించడానికి ఉపయోగపడ్డాయని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో లబ్ధిదారులు ఇల్లు తీసుకునేందుకు చెల్లించిన రిజిస్ట్రేషన్ ఛార్జీలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 50శాతం తగ్గించడం జరిగిందన్నారు. 300చదరపు గజాల ఇల్లు పూర్తిగా ఉచితంగా ఇవ్వడం జరిగిందన్నారు. 1408 ఇల్లు నిర్మించగా 1100 మంది ఇల్లు తీసుకోవడానికి ముందుకు వచ్చారన్నారు. జి ప్లస్ త్రీ ఇల్లు ఉన్న ప్రాంతంలో 3.97 కోట్ల రూపాయలతో సిమెంట్ రోడ్లు ,కోటి 17 లక్షలతో డ్రెయిన్లు, 75 లక్షలతో పైప్ లైన్లు, నాలుగు కోట్ల 80 లక్షలతో ఎస్టిపి ప్లాంటు నిర్మించడం జరిగిందన్నారు. 24 గంటలు నీటి సరఫరా జరిగేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. తొమ్మిది కోట్ల 58 లక్షల రూపాయలతో మౌలిక సౌకర్యాలను ఇక్కడ కల్పించడం జరిగిందన్నారు. 300 చదరపు గజాల ఇల్లు ఉచితంగా ఇవ్వడం వల్ల 39 కోట్ల 17 లక్షల రూపాయలు ప్రభుత్వంపై భారం పడిందన్నారు. 1100 ఇల్లు రిజిస్ట్రేషన్లు ఉచితంగా చేయడం వల్ల పందికోట్ల 56 లక్షలు ప్రజలకు మేలు జరగగా ప్రభుత్వ రాబడిని వదులుకోవడం జరిగిందన్నారు. ఈ ప్రాంతం అతి త్వరలో బాగా అభివద్ధి చెందుతుందని దీనికి కావలసిన మిగిలిన సౌకర్యాలు కూడా కల్పించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. జి ప్లస్ త్రీ ఇల్లు పొందిన వారికి కరెంటు మీటర్లు పొందేందుకు అయ్యే ఖర్చును తాను సొంతంగా భరిస్తానని చెప్పారు. లబ్ధిదారుడు కేవలం తను పొందిన ఇంటికి మీటర్ కావాలనే దరఖాస్తు పై సంతకం చేసిన అప్లికేషన్ ఇస్తే చాలు మీటర్ కయ్యే ఖర్చు మొత్తం తాను సొంతంగా భరిస్తానని చెప్పారు. మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నెల్లూరు నుడా వైస్ చైర్మన్ టీ బాపిరెడ్డి, టిట్కో ఎస్సీ ఎం చిన్న కోటేశ్వరరావు, టిట్కో డైరెక్టర్ నాగేశ్వరి,టిడ్కో ప్రిన్సిపల్ చీఫ్ అర్ గోపాల కృష్ణారెడ్డి,టిడ్కో ఇఇ జి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. లబ్ధిదారులకు ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ పత్రాలను అందించడంతోపాటు ఇళ్లకు సంబంధించిన తాళాలను సభలో అందించారు.

జిప్లస్‌త్రీ ఇళ్లు ప్రారంభం

ప్రజాశక్తి-కందుకూరు

స్థానిక ఉప్పు చెరువు వద్ద జి+3 ఇళ్లలను ప్రారంభించారు. సదరు ప్రజల సౌకర్యార్థం ఇళ్లకు సంబంధించి వివిధ సమస్యల పరిష్కారం కోసం ఈ క్రింది వారిని సంప్రదించాలని మన్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్ కోరారు.టిడ్కో గహాలకు సంబందించి లబ్ధిదారుల వాటా, రిజిస్ట్రేషన్, మోర్టగేజ్ సందేహాలున్న వారు. టి. నెహ్రూ 9490900553, అదేవిధంగా టిడ్కోగహాలు తీసుకున్న లబ్ధిదారులు వారికి ఇళ్లకు సంబందించి ఏమైనా సమస్యలుంటే సంప్రదించాల్సిన నెంబర్లు రామకృష్ణా -8985435056,ఏడుకొండలు -9390347277,సంప్రదించాలి

ఉద్యమ నిర్మాత జక్కావెంకయ్య జయంతి

32వ డివిజన్‌లో

జక్కా వెంకయ్య నగర్‌లో

నివాళులర్పిస్తున్న మాదాల వెంకటేశ్వర్లు:

మహాత్మగాంధీ నగర్‌లో

టిపిగూడూరులో

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లా సిపిఎం ఉద్యమ నిర్మాత, పేద ప్రజల ఆశాజ్యోతి, ప్రియతమ నాయకులు జక్కా వెంకయ్య 93వ జయంతి కార్యక్రమం వేదాయపాళెంలోని మన్సూర్ భవన్‌లో నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో జక్కావెంకయ్య చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉద్యమ నేత జక్కా వెంకయ్య ఆశయాలను ఆదర్శంగా తీసుకొని, ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ పోరాటాలు చేస్తా మన్నారు. మహానుభావుడు చేసిన పోరాటాలు స్ఫూర్తిగా తీసుకొని జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కష్ణయ్య, రూరల్ కార్యదర్శివర్గ సభ్యులు కొండా ప్రసాద్, సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు సంపత్ కుమార్, ఎస్ డి రఫీ అహ్మద్, సిఐటియు నాయకులు వై.రంగయ్య, ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు ఎస్‌కె గౌస్ పీర్, వాకర్స్ నాయకులు ఎస్ కే నజీర్, హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

32వ డివిజన్‌లో

కార్పొరేషన్ పరిధిలోగల 32వ డివిజన్ డైకాస్ రోడ్ సెంటర్లో జక్కా వెంకయ్య 93వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల క్రిష్ణయ్య జెక్కా వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జక్కా వెంకయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన భూ పోరాటం, వ్యవసాయ పోరాటం తదితర అంశాలను ఆదర్శంగా తీసుకొని జిల్లాలో సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రూరల్ కమిటీ సభ్యులు ఎస్కే ఖలీల్ ,శాఖ కార్యదర్శి ఎస్ కే షానవాజ్, ఆవాజ్ రూరల్ కార్యదర్శి ఎస్ డి మీరా, సిపిఎం సీనియర్ నాయకులు ఎండి మీరా, ఎస్.కె రియాజ్, ఎస్కే ఫజల్, నజీర్ పలు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మహాత్మగాంధీనగర్‌లో

సిపిఎం జిల్లా ఉద్యమ నిర్మాత పేద ప్రజల ఆశాజ్యోతి అమరజీవి జక్కా వెంకన్న 93వ జయంతి సందర్భంగా 29వ డివిజన్ మహాత్మా గాంధీ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మహాత్మగాంధీ నగర్ ప్రాంతంలోని ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు , మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

జక్కా వెంకయ్య నగర్‌లో జక్కా వెంకయ్య నగర్ ప్రాంతంలోని జక్కా వెంకయ్య మెమోరియల్ మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు స్థానిక డివైఎఫ్ఐ కమిటీ ఆధ్వర్యంలో జక్కా వెంకయ్య 93వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. జక్కా వెంకయ్య చిత్రపటానికి స్కూలు హెడ్మాస్టర్ డివైఎఫ్ఐ రూరల్ అధ్యక్షులు వంకదారి శ్రీనివాసులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత మన ప్రాంతం ఏర్పాటులో కీలక పాత్ర పోషించారన్నారు. జిల్లా రైతాంగం మరచిపోలేనటువంటి మహోన్నత నాయకుడు జిల్లా ప్రజలకు ఏ సమస్య వచ్చిన ముందు గుర్తుకొచ్చే ట టువంటి వ్యక్తిగా పేరుగాంచినటువంటి జక్కా వెంకయ్య ఆశయాలను కొనసాగించే విధంగా ఈనాటి యువతరం ముందుకు రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో స్కూలు ఉపాధ్యాయులు, స్థానిక డివైఎఫ్ఐ కార్యదర్శి డి అనిల్ నాయకులు పి సాయి పథ్వి రెడ్డి, కే శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ప్రముఖ ఉద్యమ నాయకులు జక్కా వెంకయ్య అని సిపిఎం మండల కార్యదర్శి వేగూరు వెంకయ్య పేర్కొన్నారు. మండలంలోని నరుకూరు సెంటర్లోని కామ్రేడ్ జెక్కా వెంకయ్య స్మారక సిఐటియు కార్యాలయంలో శనివారం జక్కా వెంకయ్య జయంతి వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అయన మాట్లాడారు.తొలుత జక్కా వెంకయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. కార్యక్రమంలో నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ అధ్యక్షులు నాశన పరశురామయ్య, శివ, బాషా, మండల కమిటీ సభ్యులు ఈపూరు లక్ష్మయ్య, మోచర్ల రాధయ్య, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు

విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కందుకూరు

విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణ కోసం, కడపలో స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని డిమాండ్స్‌తో ఈ నెల 8వ తేదీన వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల నేతత్వంలో జరుగు రాష్ట్ర వ్యాప్తం విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్ రాజశేఖర్, ఎఐవైఎఫ్ నెల్లూరు జిల్లా కన్వీనర్ మున్నా, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్ చందు, ఎస్ అజయ్ లు కోరారు.శుక్రవారం కందుకూరు సిపిఐ కార్యాలయంలో బంద్‌కు సంబంధించిన వాల్ పోస్టరును ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రయివేటీకరణ ఆపాలని అక్కడ కార్మికులు చేస్తున్న ఉద్యమం నంబరు 8కి వెయ్యి రోజులు పూర్తవుతుందన్నారు.32 మంది బలిదానాలతో, వేలాది మంది త్యాగాలతో ఏర్పడిన విశాఖ ఉక్కు పరిశ్రమని కేంద్ర ప్రభుత్వం ప్రయివేటీకరణ చేస్తామనడం దుర్మార్గమన్నారు. లక్షల మందికి జీవనోపాధి కల్పిస్తున్న విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రయివేటీకరణ ఆపాలన్నారు. రాష్ట్ర విభజన హామీల లో భాగంగా కడప జిల్లాలో నిర్మిస్తామన్న ఉక్కు ఫ్యాక్టరీ 9 సంవత్సరాల నుంచి శిలాఫలకాలకే పరిమితమైందన్నారు. కడపలో ఉక్కు పరిశ్రమకు అన్ని వసతుల తోపాటు, ఓబులాపురం మైనింగ్ కూడా దగ్గరలో ఉందని అయినా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దీని నిర్మించడం లో విఫలం చెందుతున్నాయన్నారు. 8న జరుగు రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు అన్ని విద్యాసంస్థల యాజమాన్యాలు, విద్యార్థులు, మేధావులు, అన్ని వర్గాల ప్రజలు సహకరించి జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో.. ఏఐవైఎఫ్ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బొజ్జ చంద్రమోహన్, నాయకులు నీలి శెట్టి కష్ణబాబు, పిడిఎస్‌యు నాయకులు కె.లక్ష్మణ్, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

అనర్హులకు ఎస్‌సి సర్టిఫికెట్లు ఇవ్వడం దారుణం

ప్రజాశక్తి-కావలి : విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో 2వ తేదీన జరిగిన బుడగజంగాల సభలో సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ బుడగజంగాలను ఎస్‌సిల్లో చేర్చి, అసెంబ్లీలో తీర్మానం చేసి, రాష్ట్రపతికి పంపించి ఉన్నామని, త్వరలో వారికి ఎస్.సి. సర్టిఫికెట్లు ఇప్పిస్తానని, అలాగే శంభుని కాపులకు కూడా ఎస్.సి. సర్టిఫికెట్లు ఇప్పించామని చెప్పడం దారుణమైన విషయమని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జర్నలిస్ట్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ విధంగా దళిత కులాల్లో ఇతర కులాలను చేర్చి, ఎస్.సి. రిజర్వేషన్‌ను నిర్వీర్యం చేస్తున్నారన్నారు. ఈ రిజర్వేషన్ మూడు కులాలను చేర్చి,అసెంబ్లీలో తీర్మానం చేసి పంపించారన్నారు. ఎస్‌టిలలో గిరిజన తెగల్లో బోయలను చేర్చి, అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్రపతికి పంపినామని, 15 రోజుల్లో అందరికీ తాత్కాలిక ప్రాతిపదికన ఎస్.సి., ఎస్.టి. సర్టిఫికెట్లు ఇప్పిస్తామనిచెప్పడం రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమేనని తెలిపారు. సజ్జల రామకృష్ణా రెడ్డి అదే సభలో ఎస్.సి.లు తమకు వ్యతిరేకంగా ఉన్నారు కాబట్టి మీరైన ఇతర కులాల వారు భారీ మెజార్టీతో గెలిపించి జగనన్నను ముఖ్యమంత్రిని చేయాలని సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పడం అప్రజాస్వామికమన్నారు. కార్యక్రమంలో జరుగుమల్లి విజయరత్నం, ముక్కు మోహన్‌రావు, నారుబోయిన ఆనంద రావు పాల్గొన్నారు.

బిఎల్‌ఒలతో ఆర్‌డిఒ సమీక్ష

ప్రజాశక్తి-సంగం : స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆత్మకూరు ఆర్‌డిఒ మధులత శుక్రవారం బిఎల్‌ఒలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువతీ యువకులకు ఓటు నమోదుపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలను బిఎల్‌ఒలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈనెల 4, 5 తేదీలలో పోలింగ్ కేంద్రాలలో జరిగే ఎలక్షన్ ప్రత్యేక క్యాంపులను పకడ్బంధీగా నిర్వహించాలని సూచించారు. 18 నుండి 21 సంవత్సరాలలోపు యువతీ యువకులు ఎలక్షన్ ప్రత్యేక క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం సంగం సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించి రికార్డులు పరిశీలించారు. కార్యక్రమంలో తహశీల్దార్ నాగరాజు, డిప్యూటీ తహశీల్దార్‌లు ప్రవీణ్ కుమార్, అశోక్ కుమార్, ఆర్ఐ రాజ నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష'

ప్రజాశక్తి-కావలి : నలంద స్కూల్లో శుక్రవారం జరిగిన 2వ వార్డ్‌కు సంబంధించి "జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, ఆయన సతీమణి ఆదిలక్ష్మిలు పాల్గొన్నారు. తదుపరి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో 2వవార్డ్ ప్రజల ఆరోగ్య సమస్యలు గురించి వారు ఆరా తీసారు. అనంతరం ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సతీమణి ఆదిలక్ష్మి చేతుల మీదగా బాలింతలకు పౌష్టికాహారం అందజేశారు. కార్యక్రమంలో భాగంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి కృషి చేసిన డాక్టర్లకు, నర్సులకు, ఆశా వర్కర్స్, వలంటీర్లకు, మెప్మా ఆర్‌పిలను సత్కరించారు. వైసిపి మాజీకౌన్సిలర్లు, వార్డు ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు.

టీచర్స్ కాలనీలో 'జనం కోసం జనసేన'

ప్రజాశక్తి-కావలి : కావలి 14వ వార్డ్ టీచర్స్ కాలనీలో శుక్రవారం ప్రతీ ఇంటికి వార్డ్ ప్రెసిడెంటు ఆలా శ్రీనాథ్, టౌన్ ప్రెసిడెంట్ పొబ్బాసాయి విఠల్ అధర్యంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్ సమక్షంలో నాయకులతో కలిసి "జనం కోసం జనసేన" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతీ ఇంటికి జనసేన ఆశయాలను తీసుకువెళ్లే క్రమంలో, రాబోయే ఎలెక్షన్స్‌లో "గాజు గ్లాస్" గుర్తుకు ఓటువేసి కావలిలో జనసేన ఎంఎల్‌ఎను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కళ్యాణి, నాయకులు టౌన్ వైస్ ప్రెసిడెంటు నాగార్జున, అధికార ప్రతినిధి రిషికేష్, రూరల్ ప్రెసిడెంటు వేంకయ్య, కోఆర్డినేటర్ సుధీర్, బాబురావ్, జానీ, మల్లి, జిలానీ, రాజా, శమ్మి, ఆది, ప్రవీణ్, కె.ఎస్.ఎస్. ప్రసిడెంట్ సాదు శ్రీధర్, కె.ఎస్.ఎస్.వైస్ ప్రసిడెంట్ కృష్ణయ్య, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా అచీవ్‌మెంట్ సర్వే పరీక్షలు

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలో స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్‌మెంట్ సర్వే పరీక్షలను శుక్రవారం ప్రశాంతంగా నిర్వహించామని ఎంఇఒ-2 ధనలక్ష్మి తెలియజేశారు. ఈ పరీక్షలను 20సెంటర్లలో నిర్వహించగా 620మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 602మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని ఆమె తెలిపారు. పరీక్షలు రాసే సెంటర్లలో ఎటువంటి అవాంతరాలకు చోటు లేకుండా ప్రశాంతంగా ముగిశాయన్నారు.

ప్రజాశక్తి-విడవలూరు : మండలంలో 3,6,9వ తరగతి విద్యార్థులకు శుక్రవారం నిర్వహించిన ఎస్ఇఎఎస్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. మండలంలో 15 పాఠశాలల్లో 709మంది విద్యార్థులుకు గానూ 653మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు తెలిపారు.

అభివృద్ధికి ఆమడ దూరంలో 'కొమరిక'

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మండలంలోని కొమరిక గ్రామం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని కోవూరు టిడిపి ఇన్‌ఛార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ప్రతి అడుగు ప్రజల కోసమే జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని గిరిజన కాలనీలను ఆయన సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గడిచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో ఎంఎల్‌ఎ నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి కొమరిక గ్రామానికి ఏ అభివృద్ధి పని చేయలేదని తెలిపారు. కనీసం ఒక్కసారి కూడా కొమరిక గ్రామాన్ని సందర్శించిన దాఖలాలు లేవని తెలిపారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తి అధ్వాన్నంగా ఉందని గిరిజన కాలనీవాసులు దుర్భర జీవితం గడుపుతున్నారన్నారు. ప్రజలందరూ ముక్తకంఠంతో తమ పార్టీని గెలిపిస్తామని ఆనందంగా చెప్పారని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు రావెళ్ల వీరేంద్ర చౌదరి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి వెంప కిషోర్ బాబు, మనుబోల్లి మనోహర్, ఈదూరు వెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్‌కు రామిరెడ్డి సహకారం

ప్రజాశక్తి-కావలి : రెడ్‌క్రాస్ రక్తకేంద్రంలో అధునిక సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి ఎనలేని సహకారం అందించారని రెడ్‌క్రాస్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డిని శుక్రవారం ఆయన నివాసంలో కలిసిన రెడ్‌క్రాస్ బాధ్యులు దాకారపు రవిప్రకాష్, గంధం ప్రసన్నాంజనేయులు, కలికి శ్రీహరిరెడ్డి, జిల్లా వైస్ ఛైర్మన్ దామిరెడ్డి సుధీర్ నాయుడు సత్కరించారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ రక్త కేంద్రంలో కాంపోనెంట్ ల్యాబ్ ఆధునిక యంత్ర పరికరాలు సమకూర్చడంలోనూ, డిజిటల్లైజ్ చేయడంలోనూ తమకు సహాయ సహకారాలు అందజేశారన్నారు. త్వరలో తలసేమియా కేంద్రం కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆగ్రి కల్చర్ మార్కెట్ చైర్మన్ ప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్ వెంకటలాలరెడ్డి, సాయికుమార్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేన్సర్ నివారణపై అవగాహన

ప్రజాశక్తి-కావలి : కేన్సర్‌ను ముందే గుర్తిస్తే చికిత్స సులభతరం అవుతుందని, ప్రాణాపాయం తప్పుతుందని నెల్లూరు రెడ్‌క్రాస్ ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారిణి డాక్టర్ లక్ష్మి పేర్కొన్నారు. శ్రీసాయి డిగ్రీ కళాశాలలో శుక్రవారం కావలి రెడ్‌క్రాస్ సహకారంతో కేన్సర్ వ్యాధిపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మి "శ్రవణ, దృశ్య మాధ్యమం ద్వారా కేన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలలో ప్రజల జీవనశైలిలో, ఆహారపు అలవాట్లలో జరిగిన పెను మార్పుల కారణంగా కేన్సర్ వ్యాధి బాధితులు పెరిగారన్నారు. ధూమపానం, పొగాకు వినియోగం వల్ల వచ్చే కేన్సర్ దుష్పలితాల వీడియోలను ప్రదర్శించారు. స్క్రీనింగ్ పరీక్షల ద్వారా కేన్సర్ వ్యాధిని గుర్తించడం వివరించారు. కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ నగర్ల శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ షేక్ బీబాజాన్, అధ్యాపకులు డాక్టర్ ఎం సాంబశివయ్య పాల్గొన్నారు.

ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : బ్రహ్మర్షి పితామహ పత్రీజీ దివ్యమార్గ దర్శకత్వంలో ఆత్మకూరు పట్టణంలోని షిరిడి సాయి పిరమిడ్ ధ్యాన కేంద్రంలో 5రోజుల పాటు వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. నవంబర్ 3వ తేదీ నుండి ఐదు రోజులపాటు సీనియర్ పిరమిడ్ మాస్టర్ల ఆధ్వర్యంలో ధ్యాన శిబిరం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మాస్టర్ రమణయ్య మాట్లాడుతూ ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం పొంద వచ్చని ప్రతి ఒక్కరూ ధ్యాన్నాన్ని నిత్యం అలవాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ధ్యాన నిర్వాహకులు మాస్టర్ సుబ్రహ్మణ్యం, మూరం రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

ఎసిబి తనిఖీలు

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని చంద్రమౌళినగర్ ప్రాంతంలోని ఒక ఆహార నియంత్రణ శాఖ (ఫుడ్ సేఫ్టీ)కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలు ఎసిబి డిఎస్‌పి శిరీష్ మోహన్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఫుడ్‌సేఫ్టీ శాఖ అధికారులపై ఇటీవల పలు ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఈ తనిఖీలు కలకలం రేపాయి. ఫుడ్‌సేఫ్టీ లైసెన్స్‌లు ఇవ్వడంలో పలు అవినీతి అక్రమాల చోటు చేసుకుంటున్నాయన్న ఆరోపణలు రావడంతో కార్యాలయంలోని పలు రికార్డులు ఎసిబి అధికారులు పరిశీలించారు. తాము స్వాధీనం చేసుకున్న రికార్డులు, కాగితాలను నివేదిక రూపంలో ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు. ఈ తనిఖీలలో అవినీతి నిరోధక శాఖ సిఐలు జి.ఎల్ శ్రీనివాసరావు, ఎం.విజయకుమార్, ఎ.అంజనేయరెడ్డి, పి. కిరణ్,ఎసిబి సురేష్‌బాబు, ఎసిబి శాఖ హెడ్‌కానిస్టేబుల్ ముగ్గురు, ఆరు మంది ఈ శాఖ కానిస్టేబుల్ పాల్గొన్నారు.

వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కోవూరు : జగన్ సర్కార్ చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి ఆకర్షితులై ఎమ్మెల్యే ప్రసన్న సమక్షంలో టిడిపి నేత వార్డ్ మెంబర్ పంది శ్రీనివాసులు వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. గంగవరం పంచాయతీకి చెందిన 10వార్డ్ మెంబర్, శ్రీనివాసులు వైసిపిలో చేరారు. కార్యక్రమంలో దొడ్ల రెడ్డి నిరంజన్ రెడ్డి బాబు, నల్లపరెడ్డి రజత్ కుమార్ రెడ్డి, పచ్చిపాలరాఘవ్య రెడ్డి, నలుబోలు సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ముందస్తుతో పక్షవాతం నివారణ

కిమ్స్ వైద్యశాల న్యూరో ఫిజీషియన్ డాక్టర్ సంఘమిత్ర

ప్రజాశక్తి-నెల్లూరు

పక్షవాతం ప్రమాదకరమైనదే అయినప్పటికీ సరైన సమయంలో వైద్య చికిత్సలు తీసుకోవడం వల్ల నివారించవచ్చని కిమ్స్ వైద్యశాల న్యూరో ఫిజీషియన్ డాక్టర్ సంఘమిత్ర పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం మినీ సమావేశ మందిరంలో ప్రజా ఆరోగ్య వేదిక ఆధ్వర్యంలో 'పక్షవాతం.. నివారణ మార్గాలు.. వైద్యం' అన్న అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం.వి.రమణయ్య, జిల్లా అధ్యక్షులు బి.రాజేశ్వరరావు సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న కిమ్స్ వైద్యశాల న్యూరో ఫిజీషియన్ డాక్టర్ సంఘమిత్ర మాట్లాడుతూ నేటి సమాజంలో పక్షవాతం అనే అనారోగ్య సమస్య తీవ్ర స్థాయిలో ఉందన్నారు. అనేక కుటుంబాలు ఈ అనారోగ్య సమస్యతో బాధపడుతున్నాయన్నారు. పక్షవాత సమస్య వల్ల జీవితకాలం పాటు కాళ్లు, చేతులు చచ్చుబడి పోవడం, మూతి వంకర పోవడం, జ్ఞాపకశక్తి తగ్గిపోవడం తదితర సమస్యతో ఇబ్బందులు సతమతమవుతుంటా రన్నారు. రక్తపోటు, మధుమేహం, ఊభకాయం, కొలస్ట్రాల్

వంటి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు మద్యం, పొగాకు ఉత్పత్తులు సేవించే వ్యసనపరులు ఈ పక్షవాతానికి గురవుతారని తెలిపారు. ఇటువంటి వాటన్నింటికీ దూరంగా ఉండటం వల్ల నివారించడం సాధ్యమవుతుందన్నారు. 40 సంవత్సరాలు వయస్సు పైబడిన ప్రతిమనిషి తన ఎత్తుకు తగిన బరువు కలిగి ఉండటంతోపాటు, ఏడాదికి ఒక సారి విధిగా రక్తపోటు, మధుమేహ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాల న్నారు. రక్తపోటు, మధుమేహం రెండు సైలెంట్ కిల్లర్స్ అని, ఈ రెండు సమస్యలు శరీరంలో ఉన్నప్పటికీ, నిర్ధారణ పరీక్షలు చేయించుకుంటే తప్ప.. అనర్థం జరిగిన సమయంలో మాత్రమే బహిర్గతం అవుతాయన్నారు. వంశపారంపర్య చరిత్ర ఉన్న వారు జాగ్రత్త వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పక్షవాత లక్షణాలు కనిపించిన మూడు, నాలుగు గంటల్లోగా సరైన వైద్యం చేయించుకుంటే దరిదాపుగా నివారణ చేయడం సాధ్యమవుతుందన్నారు. దేహంలో ఒక వైపు మొద్దుబారి పోతున్నట్లు అనిపించినా, స్పర్శ తగ్గినా, మూతి ఒకపక్కకు పోయినా, కాలు, చేతులు వంకరపోయినా, నడిచేందుకు కాళ్లు సహకరించకపోయినా తదితర లక్షణాలు కనిపించిన వెంటనే, అంతే కాకుండా ఎటువంటి అనుమానం వచ్చినా వెంటనే వైద్యుడిని సంప్రదించాలన్నారు. ఈ ప్రమాదంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ వరల్డ్ స్ట్రోక్ ఆర్గనైజేషన్ ఒకటి ఏర్పాటు చేసిందన్నారు. ఈ ఆర్గనైజేషన్ ప్రతేడాది అక్టోబరు 29వ తేదీన సరికొత్త నినాదంతో ప్రజలను చైతన్యం పరిచి, ప్రమాదాన్ని నివారించేందుకు కృషి చేస్తుందన్నారు. ఈ సదస్సులో హాజరైన పలువురు తమ సందేహాలను డాక్టర్ సంఘమిత్ర దృష్టికి తీసుకెళ్లి నివృత్తి చేసుకున్నారు.

మాట్లాడుతున్న వ్యవసాయాధికారి రవికుమార్

మినుము పంట పరిశీలన

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని దక్కునూరు గ్రామంలో సాగులో ఉన్న మినుమ పంటను శుక్రవారం మండల వ్యవసాయ అధికారి వి.రవికుమార్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో పంటలు సాగు చేసే రైతులు వ్యవసాయ సిబ్బంది సూచనలు సలహాలు పాటిస్తూ సాగులో జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు మినిమ పంటకు ఏమీ ఇబ్బంది లేదని బాగుందన్నారు. సాగులో ఉన్న వరిలో ఆకు మడత తెగులు ఉందని నివారణ చర్యలు పాటించాలన్నారు. శెనగ విత్తనాలకు మండలంలో ఇప్పటికీ రెండు వందలమంది రైతులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. విరువూరు, వరికుంటపాడు ఆర్.బి.కెలో రిజిస్ట్రేషన్లు జాబితాలు ప్రదర్శించామన్నారు. 7న రైతుల ఖాతాలో రైతు భరోసా నగదు జమవుతుందన్నారు. మండలంలో 6552మంది రైతులకు రూ.కోటి 31లక్షలు లబ్ధి చేకూరిందన్నారు.

బకాయి జీతాలు వెంటనే ఇవ్వాలి

ప్రజాశక్తి - కావలి రూరల్

కావలి మున్సిపాలిటీలో డైలీ కార్మికులుగా పనులు చేస్తున్న వారికి నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వలేదని వారికి వెంటనే జీతాలు చెల్లించాలని కోరుతూ శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు మున్సిపల్ మేనేజర్ షేక్ సికిందర్‌కు అర్జీని అందజేశారు. అనంతరం ఆ సంఘ గౌరవ అధ్యక్షులు పి.పెంచలయ్య మాట్లాడుతూ డైలీ కార్మికులకు నాలుగు నెలల నుండి జీతాలు ఇవ్వకపోవడం చాలా అన్యాయమన్నారు. వీరందరూ నిరుపేదలని, నాలుగు నెలల నుండి జీతాలు రాక ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. రెక్కాడితే గానీ డొక్కాడని కార్మికులకు మున్సిపల్ అధికారులు ప్రతినెలా జీతాలు ఇవ్వకుండా ఇలా ఇబ్బందులు పెట్టడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. పనులు చేయించుకుంటూ ప్రతినెలా జీతాలు ఇవ్వకుండా వారిని ఇబ్బందులకు గురి చేయడం చాలా దుర్మార్గమైన విషయమన్నారు. అప్పులు తెచ్చుకొని కుటుంబాలు పోషించుకుంటున్నారని, తెచ్చిన అప్పులు తీర్చలేక పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు అధికారులు పట్టించుకోవడం లేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే కార్మికులకు ఇవ్వాల్సిన నాలుగు నెలల జీతాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళన చేపడతామని హెచ్చరించారు. సిఐటియు కార్యదర్శి వై.కృష్ణమోహన్, డివైఎఫ్ఐ నాయకులు పి పెంచల నరసింహ, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు తురక సీనయ్య, బిడదల మహేష్ పాల్గొన్నారు.

భోజనం అందజేత

ప్రజాశక్తి-బిట్రగుంట : భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలో శుక్రవారం టిడిపి సీనియర్ నాయకులు జొన్నలగడ్డ బాల మస్తానయ్య వర్ధంతి కార్యక్రమాన్ని మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించి అనాథలకు భోజనం, స్వీట్స్‌ను, పండ్లను అందజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ బాల మస్తానయ్య భార్య జయమ్మ ఆదరణ కేంద్రం వంటగది నిర్మాణానికి రూ.20వేలు అందజేశారని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా వాణిజ్య విభాగం కార్యదర్శి లక్కాకుల మాధవ రావు, నేతి వెంకట పిచ్చయ్య, మస్తానయ్య కుటుంబ సభ్యులు మౌణి, మధవి, కృష్ణవేణి, సీనియర్ నాయకులు ఎన్నా బత్తిన వెంకటేశ్వర్లు, ఎల్ సుధీర్ బాబు, కాంట్రా రఘురాం నాయుడు, వెంకటేశ్వర్ రెడ్డి, ఆవుల సురేష్, సన్యాసి శ్రీధర్ పాల్గొన్నారు.

బోర్లకు మరమ్మతులు

ప్రజాశక్తి-కావలి : 10వ వార్డులో చెడిపోయిన తాగునీటి బోర్లను మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్ ఆదేశాలతో శుక్రవారం మరమ్మతులు చేశారు. మిగిలిన వార్డుల్లోని చెడిపోయిన బోర్లను మరమ్మతులు చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను, సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు.

బాల్య వివాహాలను నివారించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

బాల్య వివాహాలను నిర్మూలించడం అందరి బాధ్యత అని, ఆత్మకూరు ఆర్‌డిఒ కె.మధులత పేర్కొన్నారు. శుక్రవారం ఆత్మకూరు పురపాలక సమావేశ మందిరంలో బాల్యవివాహాల నిర్మూలనపై తహశీల్దారులు, ఎంపిడిఒలు, ఐసిడిఎస్ అధికారులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాల నిషేధ చట్టం-2006 అమలులోకి వచ్చిందని తెలిపారు. ఐసిడిఎస్ అధికారులు బాల్య వివాహాలను అరికట్టే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఐసిడిఎస్ పిడి హేనసుజనా మాట్లాడుతూ ఆడబిడ్డల అభివృద్ధికి బాల్యవివాహాలు ముప్పు కలిగిస్తాయని ఆమె తెలిపారు. వాటి నివారణకు కృషి చేయాలని తెలిపారు. బాలిక శిశువుల సంరక్షణ అధికారి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఎంపిడిఒ ప్రత్యూష అన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ మేరకు కమిటీ ఛైర్మన్‌గా ఎంపీడీఓ, కో-ఛైర్మన్‌గా తహశీల్దార్, సభ్యులుగా జెడ్‌పిటిసి, ఎంపిటిసి, అన్ని ప్రభుత్వ శాఖల ప్రతినిధులు ఉంటారని తెలిపారు.

జక్కా వెంకయ్యకు ఘన నివాళులు

కావలిలో...

ప్రజాశక్తి -కావలి రూరల్

మాజీ ఎంఎల్‌ఎ, సిపిఎం సీనియర్ నేత జక్కా వెంకయ్య 93వ జయంతి సందర్భంగా శుక్రవారం సిపిఎం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి కార్మికులు గంగపట్ల వెంకటేశ్వర్లు, గంగపట్ల చిన్నమ్మ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ మార్క్సిస్టు పార్టీ పోరాటాలలో జక్కా వెంకయ్య వేగుచుక్క అని భూస్వామ్య రాజకీయాలు, పెత్తందారులు రాజ్యం ఏలుతున్న రోజులలో పేద ప్రజలకు అండగా తానున్నానంటూ ముందుకొచ్చి నిలిచిన మహనీయుడని తెలిపారు. ముఖ్యంగా నెల్లూరు జిల్లాలో మార్క్సిస్టు పార్టీ కార్యకర్తలకు ఎంతో ధైర్యాన్ని నింపుతూ మార్క్సిస్టు పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని తెలిపారు. మార్క్సిస్టు పార్టీ ఉద్యమాలకు ఎన్నో సలహాలు ఇస్తూ కార్యకర్తలకు అండగా ఉంటూ అలుపెరగని పోరాటాలు నడిపిన చరిత్ర వెంకయ్యదని, ఆయన లేని లోటు తీరనిదన్నారు. వెంకయ్య ఆశయాలను కార్యకర్తలు పునికి పుచ్చుకొని ముందుకు తీసుకుని వెళ్దామని, ఆయనపోరు బాటలోనే కార్యకర్తలు పయనించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఎస్.వెంకయ్య, సిఐటియు నాయకులు వై.కృష్ణమోహన్, డివైఎఫ్ఐ నాయకులు పి.పెంచల నరసింహ, కె.ప్రభాకర్, ప్రవీణ్, సిఐటియు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కోవూరులో..

ప్రజాశక్తి-కోవూరు : సిపిఎం సీనియర్ నాయకులు, మాజీ ఎంఎల్‌ఎ జక్కా వెంకయ్య 93వ జయంతి కోవూరులోని సీతా పోలయ్య భవనంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుసంఘం నాయకులు ఎస్‌కె.బాబు మాట్లాడుతూ భూ పోరాటాలు కార్మిక ఉద్యమాలు ముందుండి నడిపిన వ్యక్తి తన నమ్ముకున్న సిద్ధాంతాన్ని తుదిశ్వాస విడిచేంత వరకు పోరాటం చేసిన వ్యక్తి జక్కా వెంకయ్య అని కొనియాడారు. రమేష్, మల్లికార్జున, హరి, చాన్‌బాషా, సుబ్బారావు, కాలేషా, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న హమాలీ కార్మికుల నిరసన

- సంఘీభావం తెలిపిన టిడిపి నేత చేజర్ల

ప్రజాశక్తి-కోవూరు

మండలంలోని ప్రయివేటు గోడౌన్లలో పనిచేస్తున్న కార్మికులకు కూలి రేట్లు పెంచాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన శుక్రవారమూ కొనసాగింది. గత 9 రోజులుగా ఇనమడుగు సెంటర్లోని గోడౌన్ల వద్ద ఆందోళన చేస్తున్న వారిని, టిడిపి నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి ఆందోళన శిబిరాన్ని సందర్శించి, వారికి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా చేజర్ల వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో హమాలీ కూలీలకు ఒక బస్తాకు రూ.7 ఇస్తుండగా కోవూరు మండలంలోని ప్రయివేట్ గోడౌన్లలో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు ఒక బస్తాకు రూ.2.90 పైసలు మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. అన్ని ప్రాంతాలలో ఏవిధంగా ఇస్తున్నారో, ఇక్కడ కూడా అదే కూలి ఇవ్వాలన్నారు. గత తొమ్మిది రోజులుగా ఇనమడుగు సెంటర్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు ఆందోళన చేస్తుంటే అధికారులెవరూ కూడా పట్టించుకోక పోవడం దారుణమన్నారు. ఆందోళన చేస్తున్న హమాలీలను పక్కన పెట్టి,

మాట్లాడుతున్న చేజర్ల వెంకటేశ్వరరెడ్డి

ప్రయివేటు గోడౌన్ల యజమానులు బయట ప్రాంత వారిని తెచ్చి వారితో పనులు చేయించడం తగదన్నారు. స్థానికంగా నెలకొల్పిన పరిశ్రమలలో స్థానికులకే 70శాతం ఉద్యోగాలు ఇవ్వాలని ప్రభుత్వమే చట్టం చేస్తే, ఇక్కడ బయట ప్రాంతం వారితో పనులు ఎలా చేయిస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు కార్మికులు, ప్రయివేట్ గోడౌన్ల యజమానులతో చర్చలు జరిపి ఇద్దరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం కనుగొనాలన్నారు. హమాలీ కార్మికులు, వారి న్యాయమైన డిమాండ్ల సాధన కోసం వారు చేస్తున్న ఆందోళనకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఇంటూరు విజయ్, చిల్లకలూరు నిరంజన్ రెడ్డి, ఎస్‌కె.వహీద్, ఎస్‌కె.రియాజ్, ఎస్‌డి కలామ్, కాకి భగవాన్, తదితరులున్నారు.

మెట్టప్రాంత రైతులకు బ్యాంకు సేవలు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

బ్యాంకును ప్రారంభిస్తున్న దృశ్యం

మెట్టప్రాంత రైతులకు నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సేవలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి ఆర్థికాభివృద్ధికి వ్యవసాయాభివృద్ధి తోడ్పాటునందించాలని ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎఎస్‌పేటలో నూతనంగా ఏర్పాటు చేసిన సొసైటీ బ్యాంకును (ఎన్‌డిసిసి) ఆయన ప్రజాప్రతినిధులు, బ్యాంకు ఉన్నతాధికారులతో కలసి ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మేకపాటి బ్యాంకు భవనాన్ని పూర్తిగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మేకపాటికి బ్యాంకు అధికారులు తమ బ్యాంకు ద్వారా అందిస్తున్న సేవలను గురించి వివరించారు. అనంతరం ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఎఎస్‌పేటలో ఏర్పాటు చేయడం శుభపరిణామమన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రైతులకు ఇలాంటి బ్యాంకుల ద్వారా అన్ని రకాల సేవలు అందిస్తున్నారన్నారు. రైతులకు త్వరితగతిన రుణాలు అందించేలా బ్యాంకు అధికారులు కృషి చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి బ్యాంకులను నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని బ్యాంకును సిఇఒను కోరుతున్నామని తెలిపారు. పర్యాటక ప్రాంతమైన ఎఎస్‌పేట దర్గా పరిసర ప్రాంతాలను మరింత అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వచ్చే ప్రభుత్వంలో హైలెవల్ కెనాల్ పనులు పూర్తి చేసేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని, తప్పకుండా ఎఎస్‌పేట రైతులకు నీటిని అందిస్తామన్నారు. పొదుపు గ్రూపులకు ఈ బ్యాకు ద్వారా 7, 8, 9 శాతానికే రుణాలు అందజేస్తామని బ్యాంకు అధికారులు తెలిపడంతో గృహ నిర్మాణదారులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బ్యాంకు ఆవరణలో ఏర్పాటు చేసిన ఎటిఎం ద్వారా 24 గంటలు నగదు తీసుకునే అవకాశం ఉండడంతో యాత్రా స్థలమైన ఎఎస్‌పేటకు వచ్చే యాత్రికులకు కూడా ఈ సేవలు అందుబాటులోకి వస్తాయని ఎంఎల్‌ఎ అన్నారు. ఈ సందర్భంగా బ్యాంకులో నగదు డిపాజిట్ చేసిన, బ్యాంకు అకౌంట్ ఓపెన్ చేసిన, బంగారం తాకట్టు పెట్టి రుణాలు పొందిన వారికి ఎంఎల్‌ఎ మేకపాటి ధృవీకరణ పత్రాలు అందజేశారు.

ప్రతి కార్యకర్తకూ అండగా టిడిపి

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్ : తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేసి... రానున్న 2024 ఎన్నికల్లో టీడీపీ జెండాను భారీ మెజార్టీతో ఎగురవేయాలని మాజీ మంత్రి పొంగూరు నారాయణ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం నెల్లూరులోని గోమతినగర్ నారాయణ క్యాంపు కార్యాలయంలో టీడీపీ శ్రేణులతో వారు క్రియాశీలక సమావేశం నిర్వహించారు. రానున్న ఎన్నికలకు సంబంధించి ఎలా అడుగులు వేయాలనే విషయమై వ్యూహరచన చేసి దిశానిర్దేశం తెలియజేశారు. ఈ

సందర్భంగా మాజీ మంత్రి పొంగూరు నారాయణ, రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ప్రకటించిన మేనిఫెస్టోపై ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. నూతన ఓటర్లను చేర్చేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.కార్యక్రమంలో నగర అధ్యక్షుడు మామిడాల మధు, మాజీ జెడ్‌పిటిసి విజేత రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ తాళ్లపాక అనురాధ, టిడిపి ముఖ్య నేతలు, నాయకులు పాల్గొన్నారు.

అలసత్వం వహిస్తే చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

నిక్కచమైన ఓటర్ జాబితా రూపొందించేందుకు ఫారం 7,8 ఇలా ద్వారా సవరించాల్సిన మార్పు చేర్పులను సకాలంలో పూర్తి చేయాలని, విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని కమిషనర్ వికాస్ మర్మత్ పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పురోగతిపై డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో వివిధ శాఖ అధికారులు, బిఎల్‌ఒలతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎఆర్‌ఒలు, సూపర్‌వైజర్లు, బిఎల్‌ఒలు, నగరపాలక సంస్థ ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

సాధనస్థాయి మెరుగునకే ఎస్‌ఎల్ఇఎస్

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : విద్యార్థుల సాధన స్థాయి మెరుగు పరచటానికై రాష్ట్ర స్థాయి విద్యా అచీవ్‌మెంట్ సర్వే ముఖ్యోద్దేశమని ఎంపిడిఒ ప్రత్యూష పేర్కొన్నారు. శుక్ర వారం మండలంలో ఎంపిక చేసిన పాఠశాలల్లో ఎస్‌ఎల్ఇఎస్ పరీక్షలు ఎంఇఒ సుబ్రహ్మణ్యం, వేణు గోపాల్ రెడ్డి పర్యవేక్షణలో జరిగాయి. కలెక్టర్ ఆదేశాల మేరకు పరీక్ష కేంద్రాలను ఎంపిడిఒ పర్యవేక్షించారు. ఇస్కపాలెం ప్రాథమిక పాఠ శాల, సౌత్ ఆములూరు ప్రయివేట్ స్కూల్, ఈదూరు హైస్కూల్లో జరుగు తున్న ఎస్‌ఎల్ఇఎస్ పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు.

పంట సాగుపై అవగాహన

ప్రజాశక్తి-పొదలకూరు : ఉద్యానశాఖ ఆధ్వర్యంలో పొదలకూరులో కరువు వాతావరణ పరిస్థితులలో ఉద్యానవన పంటలు సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై శుక్రవారం అవగాహన కల్పించారు. మండల రైతులకు, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి సుబ్బారెడ్డి మాట్లాడారు.

అయ్యప్ప విగ్రహానికి పూజలు

ప్రజాశక్తి-పొదలకూరు

పట్టణంలోని శివాలయంలో అయ్యప్పస్వామికి అభిషేకం అలంకరణ పూజ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో రంగురంగుల విద్యుద్దీపాలతో, పుష్పాలతో స్వామివార మండపాన్ని అలంకరించారు.

సచివాలయం ఎదుట ఐద్వా ధర్నా

ప్రజాశక్తి-నెల్లూరు : 53వ డివిజన్ పరిధిలోని దోమల సమస్య పరిష్కరించాలని, జ్వరాల బారి నుండి ప్రజలను కాపాడాలంటూ ఐద్వా ఆధ్వర్యంలో మహిళలు శుక్రవారం వెంకటేశ్వరపురం సచివాలయం ఎదుట నిరసన ధర్నా నిర్వహించారు. ముందుగా నల్ల కాలవ సెంటర్ నుండి సచివాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్ బీ, నగర కార్యదర్శి కత్తి పద్మ మాట్లాడుతూ 53, 54 డివిజన్‌లలో దోమల సైర విహారం చేస్తున్నాయన్నారు. దోమల నివారణకు కనీస చర్యలు కూడా చేపట్టడం లేదన్నారు. ఐద్వా నాయకులు మల్లీశ్వరి, పకీరమ్మ, ఖాదరమ్మ, షాహిన్, నాగేశ్వరమ్మ, సల్మా, లత తదితరులున్నారు.

ఆర్థికాభివృద్ధికి జగనన్న ప్రణాళికలు

ప్రజాశక్తి-అనంతసాగరం

ప్రతి కుటుంబం ఆర్థికాభివృద్ధికి జగనన్న ప్రణాళికలు తోడ్పడతాయని ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని లింగంగుంట సచివాలయ పరిధిలోని ఇసుకపల్లి, లింగంగుంట గ్రామాల్లో ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆయన ప్రతి గడపకు వెళ్లి ముఖ్యమంత్రి అందజేసిన సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరిస్తూ సమస్యల ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని 93 సచివాల యాల్లో 82 సచివాలయాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. సియం జగనన్న అందజేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందాయా లేదా పరిశీలించడంతో పాటు సమస్యలు, అభివృద్ధి పనుల గురించి తెలుసుకున్నారు. ప్రజలు తెలిపిన సమస్యలను అధికారులకు తెలిపి సత్వరం పరిష్కరించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందని, భూమి లేని ప్రతి ఒక్కరికి భూములు అందజేయాలనే ఉద్దేశ్యంతో రివ్యూ సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. గత మూడు నెలలుగా జిల్లా కలెక్టర్ నుంచి మండల స్థాయి అధికారులు ఈ విషయమై చర్యలు తీసుకుంటున్నారన్నారు. నియోజకవర్గంలో రెవెన్యూ సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు ఇప్పటికే కలెక్టర్‌తో అనేక మార్లు రివ్యూ సమావేశాలు నిర్వహించామన్నారు. 7వ తేదీన మళ్లీ కలెక్టర్‌తో రివ్యూ సమావేశం నిర్వహిస్తామని, ఇందులో ప్రధానంగా ఆత్మకూరు నియోజకవర్గంలో ఇంటి స్థలాలు, భూములు లేని వారికి వాటిని అందజేసేలా కలెక్టర్ వివరించనున్నారన్నారు. 175కు 175 స్థానాల్లో వైసిపి విజయం సాధించేలా ప్రతిఒక్కరూ ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి సంఘ్రమ్మ, జెడ్‌పిటిసి సరస్వతి లక్ష్మి, వైసిపి నాయకులు కేత వెంకటరెడ్డి, ఓబుల్ రెడ్డి, తహశీల్దార్ నరసింహులు, ఎంపిడిఒ మధుసూదన్ రావు, అధికారులు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న ఎంఎల్‌ఎ విక్రమ్‌రెడ్డి

ఆజాద్ సెంటర్‌లో కొవ్వొత్తులతో నిరసన

ప్రజాశక్తి-నెల్లూరు

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను ఖండిస్తూ ఇన్సాఫ్ ఆధ్వర్యంలో ఆజాద్ సెంటర్లో కొవ్వొత్తులతో శుక్రవారం నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు అజీజ్ మాట్లాడారు.లతీఫ్ అహ్మద్, గోపాల్, అబీద్, షాకీర్, యూసుఫ్, గయాజ్, మున్నర్, షాకీర్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్

33వ డివిజన్‌కు చెందిన స్థానికులు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో టిడిపి పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. టిడిపిలో చేరిన వారికి తగు ప్రాధాన్యత ఇస్తామని, తెలుగుదేశం పార్టీ వైపు ప్రతి ఒక్కరూ ఆకర్షితులవుతున్నారని, ప్రతి కార్యకర్త ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య, కప్పర్ కార్యకర్తలు జలదంకి సుధాకర్, సాబీర్ ఖాన్, నాయకులు హజరత్ నాయుడు, నానాజీ, మౌలాలి, రవి, షేక్ బాబు, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పిడబ్ల్యుడిలో పొగాకు రైతులకు స్వచ్ఛ పఖ్వాడ్ కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ వాడకం వలన వచ్చే నష్టాల గురించి పొగాకు బోర్డు కేంద్ర కార్యాలయ ప్రత్యేక అధికారి దామోదర్ ఆధ్వర్యంలో శుక్రవారం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దామోదర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని కోరారు. కార్యక్రమంలో పొగాకు బోర్డు వారు రైతులకు జనప సంచులు ఉచితంగా పంపిణీ చేశారు.